www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
సోమవారం | 30 | జూన్ | 2025
పేజీలు : 6

## వైరాకు రింగు రోడ్డు ఏర్పాటు కలేనా..!


సెంటర్ స్ప్రెడ్



## పత్తి సాగుకే..
# రైతన్న మొగ్గు..!



- వరి తర్వాత పత్తికే ప్రాధాన్యత
- రెండవ పంటగా మొక్కజొన్న



**గతేడాది పత్తి సాగు చేసిన రైతులకు కష్టాలు, నష్టాలే మిగిలిన ఈ ఏడాది కూడా రైతాంగం పత్తి వైపే మొగ్గు చూపడం గమనార్హం.** ఖమ్మం జిల్లా సహా రాష్ట్ర వ్యాప్తంగా వాణిజ్య పంటల్లో పత్తికే ప్రాధాన్యతనిస్తున్నారు. వరి సాగు తర్వాత తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పత్తికే ప్రాధాన్యత లభిస్తుంది. ఖమ్మం జిల్లాలో గతేడాది కంటే స్వల్పంగా తగ్గిన ద్వితీయ స్థానం మాత్రం పత్తికే దక్కింది.

-ప్రజాపక్షం/ఖమ్మం

2లో

## ఉచిత ఇసుక సరఫరాకు
# పటిష్ట చర్యలు



-తహసీల్దార్ ద్వారా ఇసుక కూపన్ల జారీ
-స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్‌లు
-కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఇసుక సరఫరాకు పటిష్ట చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. బోనకల్ మండలంలోని కలకోట, బ్రాహ్మణపల్లి, రాయన్నపేట, ముదిగొండ మండలంలో గంధసిరి, గంగాపురం, పెద్దమండవ, చింతకాని మండలంలో చిన్నమండవ, మధిర మండలంలో ఖమ్మంపాడు, చిలుకూరు, నక్కల గరుబు, ఎర్రుపాలెం మండలంలో తక్కెళ్లపాడు, ఇంగాలి, చొప్పకట్లపాలెం, తిరుమలాయపాలెం మండలంలో ముజీదుపురం, హైదర్‌సాయిపేట, కూసుమంచి మండలంలో జక్కేపల్లి, తల్లాడ మండలంలో గొల్లగూడెం, వైరా మండలంలో ఖానాపురం, విప్పలమడక వద్ద ఇసుక రీచ్‌లను గుర్తించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తుందని, ఎటువంటి సీనరేజీ ఛార్జీలు ఉండవన్నారు. మండల హౌజింగ్ శాఖ ఏఈ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల వివరాలు, ఇంటి నిర్మాణ స్థలం, అవసరమైన ఇసుక వివరాలతో సంబంధిత తహసీల్దార్‌కు నిర్ణీత నమూనాలో ప్రతిపాదనలు అందిస్తారని కలెక్టర్ తెలిపారు. ఏఈ అందించిన ప్రతిపాదనల ఆధారంగా తహసీల్దార్ లబ్దిదారులకు కూపన్ జారీ చేస్తారని, ఆ కూపప్ మూడు రోజుల వరకు చెల్లుబాటు అవుతుందన్నారు.

మిగతా 2లో..

## అధికారం కోసమే బిజెపి దైవ జపం




-సంపద సృష్టిపై దృష్టి సారించాలి
-మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలి
-సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గం
-నేలకొండపల్లి మండల మహాసభలో కూనంనేని

**ప్రజాపక్షం/ నేలకొండపల్లి :** అధికారం కోసమే బిజెపి రామ జపం, దైవ జపం చేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. దేవుని మాటున ప్రజలను వంచిస్తూ మతం పేర ప్రజలను చీల్చే ప్రయత్నం చేస్తుందన్నారు. బిజెపికి అధికార యావ తప్ప దేశభక్తి అసలే లేదని కూనంనేని స్పష్టం చేశారు. సిపిఐ నేలకొండపల్లి మండల 17వ మహాసభ ఆదివారం మండల పరిధిలోని ముటాపురం గ్రామంలో జరిగింది. సీతారాములు, అశోక్, తాళ్లూరి శ్రీమతి అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన మహాసభలో కూనంనేని మాట్లాడుతూ దేశం కోసం బిజెపి ఏమి చేసిందో చెప్పాలన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ ఆ తర్వాత బిజెపి పాత్ర శూన్యమన్నారు. 2002 వరకు జాతీయ జెండాను గౌరవించని బిజెపి దేశం గురించి మాట్లాడటం అక్షేపనీయమన్నారు. దేశం కోసం పేదల అభ్యున్నతి కోసం సంక్షేమం, హక్కుల కోసం పోరాడింది కమ్యూనిస్టులేనని త్యాగాల చరిత్ర కమ్యూనిస్టుల స్వంతమన్నారు మోడీ రైతు, కార్మిక వ్యతిరేకి అని కార్పొరేట్ల కోసమే మోడీ ప్రధానిగా పని చేస్తున్నారని కూనంనేని తెలిపారు. మోడీ పాలనలో దేశం ఆర్థికంగా బలపడుతుందన్న ప్రచారం శుద్ధ తప్పు అని, దేశ ప్రజల కొనుగోలు శక్తి తగ్గడంతో పాటు

మిగతా 2లో..

# పత్తి సాగుకే రైతన్న మొగ్గు..!

**ప్రజాపక్షం/ఖమ్మం :** గతేడాది పత్తి సాగు చేసిన రైతులకు కష్టాలు, నష్టాలే మిగిలిన ఈ ఏడాది కూడా రైతాంగం పత్తి వైపే మొగ్గు చూపడం గమనార్హం. ఖమ్మం జిల్లా సహా రాష్ట్ర వ్యాప్తంగా వాణిజ్య పంటల్లో పత్తికే ప్రాధాన్యతనిస్తున్నారు. వరి సాగు తర్వాత తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పత్తికే ప్రాధాన్యత లభిస్తుంది. ఖమ్మం జిల్లాలో గతేడాది కంటే స్వల్పంగా తగ్గిన ద్వితీయ స్థానం మాత్రం పత్తికే దక్కింది. గతేడాది పత్తి దిగుబడులతో పాటు ధర కూడా రైతులను నష్టపరిచింది. అధిక వర్షాలకు ఎకరాకు నాలుగైదు క్వింటాళ్లకు మించి రాలేదు. కేంద్ర ప్రభుత్వం పత్తికి మద్దతు ధర ప్రకటించిన క్షేత్ర స్థాయిలో ఆ ధర అమలు కాలేదు. రక రకాల కొర్రీలు పెట్టి సిసిఐ పత్తిని కొనుగోలు చేసేందుకు నిరాకరించింది. రైతాంగం దగ్గర నుంచి కొనుగోలు చేసేందుకు నిరాకరించిన సిసిఐ అధికారులు ప్రైవేటు వ్యాపారుల వద్ద నుంచి మాత్రం అధికంగా పత్తిని కొనుగోలు చేశారన్న ఆరోపణలు వినవచ్చాయి. గతేడాది నష్టపోయిన రైతులు ఈ ఏడాది కూడా పత్తిని గణనీయమైన సంఖ్యలో సాగు చేయడం వెనక ప్రత్యామ్నాయ పంటల సాగు లేకపోవడమేనన్నది వాస్తవం. గతంలో పునాస పంటలుగా పెసర, మినుము, కంది, వేరుశనగ తదితర పంటలను సాగు చేశారు. ఇప్పుడు అపరాల సాగు పూర్తిగా తగ్గిపోయింది. అననుకూల వాతావరణం కారణంగా అపరాలను సాగు చేసిన ఫలితం దక్కడం లేదు. అతివృష్టో, అనావృష్టో అపరాల పంటను దెబ్బతీస్తుంది. వరి సాగు తర్వాత రైతులు పత్తి, మిర్చి సాగు చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలో గతేడాది కంటే ఈ ఏడాది మిర్చి సాగు తగ్గే అవకాశం ఉంది. రెండేళ్ల క్రితం క్వింటా రూ. 20వేల వరకు పలికిన మిర్చి గతేడాది క్వింటా రూ. 10వేలకు మించి ధర పలక లేదు. ఇదే సమయంలో రెండేళ్ల క్రితంతో పోలిస్తే దిగుబడి కూడా గణనీయంగా తగ్గిపోయింది. దిగుబడి తగ్గడం ధర లేకపోవడంతో మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారు. మరోసారి మిర్చి సాగు చేసేందుకు జంకుతున్నారు. మిర్చి సాగుకు జంకడం కూడా పత్తి వైపు మొగ్గు చూపేందుకు కారణమవుతుంది. పత్తి తర్వాత నవంబర్, డిసెంబర్ మాసాల్లో మొక్క జొన్న సాగుకు రైతు ఆసక్తి చూపుతున్నాడు. గడిచిన ఐదేండ్లుగా మొక్క జొన్న సాగు రైతాంగానికి లాభసాటిగా ఉంది. గతేడాది మరింత మంచి ఫలితాలను మొక్కజొన్న సాగు ఇచ్చింది. 30 నుంచి 40 క్వింటాళ్ల వరకు దిగుబడి రావడం రూ. 2200పైబడి ధర పలకడంతో మొక్క జొన్న లాభసాటిగా మారింది. ఈ ఏడాది కూడా యాసంగిలో మెట్ట పొలాల్లో మొక్కజొన్న సాగుకు రైతులు సంసిద్ధమవుతున్నారు. వరి తప్ప మరో సాగు చేయడానికి వీలులేని మాగాణి భూముల్లో రైతులు తిరిగి వరినే సాగు చేసేందుకు సిద్ధమవుతున్నారు. లాభ నష్టాలు లేని పంటగా చెప్పుకునే వరి సాగు గతేడాది రైతులకు లాభాలను చేకూర్చింది. సన్న రకం ధాన్యానికి రూ. 500 బోనస్ ఇవ్వడం దిగుబడి ఆశాజనకంగా ఉండడంతో ఒకప్పుడు వరి దండగ అన్న భావనలోఉన్న రైతులు తిరిగి వరి సాగు వైపుకు మొగ్గు చూపుతున్నారు. కాకపోతే ఈ ఏడాది ఇప్పటి వరకు వాతావరణం ఆశాజనకంగా లేదు. ప్రధాన ప్రాజెక్టులైన నాగార్జున సాగర్ సహా అటు గోదావరి ఇటు కృష్ణా పరివాహాక ప్రాంతాల్లోని సాగునీటి ప్రాజెక్టులలో ప్రస్తుతానికి నీరు లేదు. జూరాల శ్రీశైలానికి వరద చేరిందన్న వార్తలు వచ్చిన ప్రాజెక్టులు నిండ లేదు. తెలంగాణలో 10 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే నాగార్జున సాగర్ ప్రాజెక్టులోకి నీరు చేరితే నల్లగొండ, ఖమ్మంజిల్లాలో సాగు గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. గోదావరి పరివాహాక ప్రాజెక్టుల్లో కూడా నీరు చేరలేదు. భారీ, మధ్యతరహా, చిన్నతరహా నీటి ప్రాజెక్టులకు కూడా సాగు నీరు అందించేందుకు ప్రస్తుతానికి అవకాశం లేదు. జులై మాసంలో భారీ వర్షాలు కురిస్తే వరి సాగుకు సమాయత్తమయ్యే అవకాశం ఉంది.

# అధికారం కోసమే బిజెపి దైవ జపం

(మొదటిపేజీ తరువాయి)

పేదరికం పెరిగిపోతుందని, రోజుకు రూ. 30లు సంపాదిస్తే పేదరికం లేనట్లా అని ఆయన ప్రశ్నించారు. దేశ సంపద కొందరి చేతుల్లో పోగు పడుతుందని ఇది దేశ భవిష్యత్తుకు అత్యంత ప్రమాదకరమన్నారు.

### సంపద సృష్టించాలి...

రాష్ట్రాన్ని పాలించిన గత పాలకులు అప్పులు చేశారని అందువలన అభివృద్ధి, సంక్షేమం ఆశించిన స్థాయిలో జరగదని అనడం సరికాదని కూనంనేని తెలిపారు. సంపద సృష్టికి కొత్త మార్గాలను అన్వేషించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. అధికారానికి ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. మావోయిస్టులను హతమార్చడం రాజ్యహింస అని దీనిని అమిత్‌షా లాంటి నేతలు ప్రోత్సహించడం అమానుషమన్నారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలని కూనంనేని పిలుపునిచ్చారు. ప్రశ్నించే వారిని లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తుందని అందరం ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 26న ఖమ్మం లో సిపిఐ శత వసంతల ముగింపు సందర్భంగా ఐదు లక్షల మందితో చారిత్రిక



సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు,కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, సిద్దినేని కర్ణకుమార్, కర్నాటి భానుప్రసాద్ తదితరులు ప్రసంగించగా అజ్మీర రామ్మూర్తి, మిడికంటి వెంకటరెడ్డి, తోట రామాంజనేయులు, మారిశెట్టి వెంకటేశ్వర్లు, పాల్తీయా శ్రీను, రాంకోటి తదితరులు పాల్గొన్నారు. మల్లేబోయిన ఉపేందర్ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

# జులై 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** కొత్తగూడెంలోని స్థానిక శేషగిరి భవన్ నందు ఆదివారం అఖిలపక్ష కార్మిక జేఏసీ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐటి యుసి రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య, ఐఎన్‌టిసి నాయకులు జలీల్ పాషా, సిఐటియు నాయకులు ఏజే రమేష్, ఐఎఫ్‌టుయు నాయకులు సారంగపాణి లు మాట్లాడుతూ, జూలై నెల తొమ్మిదో తేదీన దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేయడానికి కార్మిక సంఘాలు ఫడరేషన్లు అసోసియేషన్లు రాష్ట్ర సమావేశం సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో నిర్వహించాయన్నారు. జులై 9న సమ్మె విజయవంతానికి సాయి శక్తుల కృషిచేసి రాష్ట్రంలో లక్షలాది కార్మిక ఉద్యోగులను సమ్మెకు సమాయత్తం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. దేశంలో 11 సంవత్సరాలుగా ప్రభుత్వం కొలువుదీరి కార్మికుల హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందన్నారు. దేశంలో నెలకొన్న పరిస్థితులు యుద్ధ వాతావరణ నేపథ్యంలో జాతీయ సార్వత్రిక సమ్మెను జూలై 9న జరపడానికి కార్మిక సంఘాలు ఐక్య కార్యాచరణలు రూపొందించయని చెప్పారు. కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 1980 సంవత్సరంలో కార్మికులను రాష్ట్ర వ్యాప్తంగా అసంఘటితపరిచి సంఘాన్ని ఏర్పాటు చేసి అనేక సమరశీల పోరాటాలు ఏఐటీసీ ఆధ్వర్యంలో నిర్వహించామని చెప్పారు. పుట్టిన ప్రతిది గిట్టక మానదని జీవ శాస్త్రన్ని ప్రచారం చేస్తూ సామాజికంగా లాభం, న్యాయం చేస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసి వాటి స్థానంలో దేశ విదేశీ కార్పొరేట్ సంస్థలను బరితెగించి ప్రోత్సహిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో ఉన్న అనేక సంస్థలను ప్రైవేటుపరం చేస్తుందని చెప్పారు. కొత్త




లేబర్ కోడ్లను ఉపసంహరించుకొని పనీ ప్రదేశంలో సమానత్వం ,భద్రతను కల్పించాలని రైతు వ్యతిరేక చట్టాలను రద్దుచేసి పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని కోరారు. 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం 26000 నిర్ణయించి అమలు చేయాలని అన్నారు. మోడీ ప్రభుత్వం పాసిస్ట్ ప్రభుత్వంగా మారి కార్మిక, రైతు ప్రజా, వ్యతిరేక విధానాలను ఆలంపిస్తుందని ఆరోపించారు. కార్మిక ,కార్మికుల హక్కులను చట్టబద్ధమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు. కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాటం ఆగదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు గెద్దాడ నగేష్, వాసిరెడ్డి మురళి,వీరాస్వామి, గట్టయ్య, శ్రీనివాస్, సిఐటియు నాయకులు పద్మ, ఐఎఫ్టియు నాయకులు సంజీవ్, ఐ ఎన్ టి యు సి నాయకులు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక సరఫరాకు పటిష్ట చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

తహసీల్దార్ జారీ చేసిన కూపన్ ఆధారంగా సంబంధిత పంచాయతీ కార్యదర్శి ట్రాక్టర్ వే బిల్ జారీ చేస్తారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు జిల్లాలో ఏ ఇసుక రీచ్ నుంచైనా తమకు కేటాయించిన ఇసుకను తీసుకుని వెళ్లవచ్చునన్నారు. ఇసుక రీచ్‌లను స్వశక్తి మహిళా సంఘాలు పర్యవేక్షిస్తారని లబ్ధిదారులు వారికి కేటాయించిన మేర మాత్రమే ఇసుక లోడ్ తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఇసుకను కేవలం మనుషులు మాత్రమే లోడ్ చేయాల్సి ఉంటుందని ఎటువంటి మిషనరీ వాడకానికి అనుమతి లేదన్నారు. ఎడ్లబండ్లు, ట్రాక్టర్ల ద్వారా మాత్రమే ఇసుక తరలించాల్సి ఉంటుందని తెలిపారు. ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు మాత్రమే ఇసుక తరలింపు చేయాలని రాత్రి వేళల్లో ఇసుక తరలింపుకు అనుమతి లేదని కలెక్టర్ తెలిపారు. ఇట్టి సదుపాయాన్ని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## గంజాయి పట్టివేత

**ప్రజాపక్షం/ పాల్వంచ :** పాల్వంచ పట్టణ ఎస్ఐ. కే. సుమన్ తన సిబ్బందితో స్థానిక రెజీన పాఠశాల సమీపంలో ఆదివారం వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భద్రాచలం వైపు నుండి కొత్తగూడెం కు వెళుతున్న ఏపి 28 సిఎల్ 3399 అను నెంబర్ గల ఓ కారు అనుమానాస్పదంగా కనిపించినది. కారును ఆపి తనిఖీ చేయగా నిషేధిత గంజాయి ఉన్నట్లు తెలిసింది. వెంటనే గంజాయిని తరలిస్తున్న ముగ్గురుని అదుపులోకి తీసుకొన్నారు. పోలీసులు తమదైన శైలిలో విచారించగా ఖమ్మం జిల్లా నాగులవంచకు చెందిన కందిమళ్ళ శ్రీహరి, బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన ఎస్‌కే. జావేద్ మరియు ఖమ్మం శ్రీ సాయి మల్టిస్పెషాలిటీ ఆసుపత్రిలో వార్డ్‌బాయ్‌గా పని చేస్తున్న జొన్నలగడ్డ రాకేష్ రెడ్డిలు అను ముగ్గురు కలిసి సులువుగా డబ్బు సంపాందించేందుకు గంజాయి విక్రయానికి పాల్పడుతున్నారు. వీరి వద్ద నుండి 11.100 కిలో గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని మగ్గురు నిందితులపై కెసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

## జిల్లా బిజేపి అధ్యక్షుడిపై అసమ్మతి గళం

### తొలగించాలని సంతకాల సేకరణ..?

**ప్రజాపక్షం/పాల్వంచ:**జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తొలగించాలని పలువురు నాయకులు జిల్లాలో సంతకాల సేకరణ చేస్తున్న సమాచారం . గత కొంత కాలంగా జిల్లా కమళదళంలో నివురుగప్పిన నిప్పులా ఉన్న అసమ్మతి ఒక్కసారిగా పెల్లుబికింది. ఒంటెద్దు పోకడలతో సీనియర్ నాయకులను పక్కన బెట్టి సొంత అజెండాతో ముందుకు పోతున్న అధ్యక్షిడి వ్యవహార శైలిపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆయనను తొలగించాలని సంతకాల సేకరణ చేస్తున్న సమాచారం ?. దీనిపై ఆ పార్టీ అగ్ర నాయకత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో అని పలువురు ఎదిరి చూస్తున్నారు.

## యూరియా విక్రయాలను నిలిపివేస్తున్నాం

### మండల డీలర్స్ అసోసియేషన్

**ప్రజాపక్షం/చింతకాని :** డీలర్లకు భారమవుతున్న డిఏపీ, యూరియా విక్రయాలను నిలిపివేస్తున్నట్లు చింతకాని మండల ఎరువుల డీలర్స్ అసోషియన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంది. చింతకాని మండల కేంద్రంలో మండల ఫెర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ అసోషియేషన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డీలర్లకు, ఎరువులకు భారమవుతున్న డిఏపీ,యూరియా లాంటి ఎరువుల విక్రయాలను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఎరువుల కంపెనీలు ఇష్టానుసారం లింకులు పెట్టి ఎరువులను సరఫరా చేస్తున్నాయని ఇది తమకు రైతులకు భారమవుతున్నట్లు తెలిపారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చింతకాని కోదండరామ ఫెర్టిలైజర్స్ ప్రొప్రైటర్ వుప్పుగండ్ల రవి, ఉపాధ్యక్షుడిగా లచ్చగూడెం గోపాలకృష్ణ ప్రొప్రైటర్ మందా గోపాలరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన కమిటీని మండలంలో పలు పార్టీల నాయకులు అభినంధించారు.

## శ్రీ సేవాలాల్ సేన స్టేట్ కమిటీ సెక్రటరీగా లాలు ప్రసాద్ ఎన్నిక

**ప్రజాపక్షం/కూసుమంచి :** హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన భవనంలో గురువారం శ్రీ సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభ జరిగాయి. ఈ మేరకు సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ సెక్రటరీగా కూసుమంచి మండలం, ధర్మ తండా నివాసి జర్పుల లాలు ప్రసాద్ ను నియమించారు. ఈ మేరకు కమిటీ అధ్యక్షుడు బానోతు హుస్సేన్ నాయక్ నియామక పత్రాన్ని శనివారం లాలుకు అందజేశారు. వారి ఎన్నిక పట్ల ధర్మ తండా ప్రజలు, పాలేరు నియోజకవర్గ బంజారా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఒక చిన్న గిరిజన తండాలో పుట్టి పెరిగి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఏ, ఎంఈడి, ఎంసిజే విద్యార్హతలు పొంది బంజారా జాతి హక్కుల సాధనలో తెలంగాణ



ఉద్యమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా గతంలో అనేక పోరాటాలు చేసి ఈరోజు రాష్ట్ర కమిటీ సెక్రటరీగా ఎన్నిక కావడం ధర్మతండా గ్రామానికి గర్వకారణంగా గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మహాసభలో లాలూ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజన జాతికి ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని లంబాడి ఎమ్మెల్యేలకు రాష్ట్ర క్యాబినెట్లో మంత్రి పదవి ఇవ్వాలని, మైదాన ప్రాంతంలో కూడా ఐటీడీఏల శాఖలను ఏర్పాటు చేయాలని, లంబాడాలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని, జీవో నెంబర్ 3ను పునరుద్దించాలని, శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన రెండు కోట్ల రూపాయల నిధులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ నాయక్, రాష్ట్ర ఇంచార్జి సైదా నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోతు హుస్సేన్నాయక్, ఇతర గిరిజన నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగాన్ని పురస్కరించుకొని కూసుమంచి మండల సేవాలాల్ సేన వ్యవస్థాపకులు తేజావత్ భాస్కర్, పాలేరు నియోజకవర్గ సేవలాల్ జయంతి ఉత్సవాల కోఆర్డినేటర్ జర్పుల భద్రు నాయక్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# పీడిత ప్రజల ఆశాజ్యోతి భారత కమ్యూనిస్టు పార్టీ

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు






**ప్రజాపక్షం/సత్తుపల్లి:** దేశ స్వతంత్రానికి ముందే పుట్టి, దేశంలో సంపూర్ణ స్వతంత్రం కావాలని నినదించి, నాటి నుండి, నేటి వరకు పీడిత ప్రజల కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని, సిపిఐ బలోపేతానికి ప్రతి కార్యకర్త పనిచేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు పిలుపునిచ్చారు. సిపిఐ సత్తుపల్లి పట్టణ 5వ మహాసభ పాలకుర్తి వీరయ్య, కాగిత వెంకటేశ్వర్లు, మహాదేవ లక్ష్మి ల అధ్యక్షతన తాపీ వర్కర్స్ బిల్డింగ్ నందు ఆదివారం నిర్వహించారు. ముందుగా సిపిఐ జండా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో సింగు నరసింహారావు మాట్లాడుతూ భారతదేశ స్వతంత్రంలో అనేక మంది కమ్యూనిస్టులు వీరమరణం పొందారని, స్వతంత్ర ఉద్యమంతో ఎలాంటి సంబంధం లేని బీజేపీ, ఆర్,ఎస్,ఎస్ మతోన్మాదులు ఈ దేశ రాజ్యాంగాన్ని, దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసేందుకు కుట్రలు సాగిస్తున్నారని, ప్రజల మధ్య కుల, మతాల చిచ్చుపెట్టి దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణలో నైజాం నవాబుకు వ్యతిరేకంగా 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణాలర్పించి, నైజామును గద్దించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉందని, భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాల పార్టీ అని, భారత కమ్యూనిస్టు పార్టీ త్యాగాల పార్టీ అని, ఈ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, హక్కుల కోసం అడిగిన వారిని జైల్లో వేస్తూ, భారత రాజ్యాంగానికి విఘాతం కలిగించే పద్ధతుల్లో అప్రకటిత ఎమర్జెన్సీని నడిపిస్తుందని ఆయన విమర్శించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు శివరామకృష్ణ మాట్లాడుతూ దేశం, రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడేది సిపిఐ మాత్రమేనని, అనేక హక్కులు, చట్టాలు పోరాడి సాధించుకున్నవని, మోడీ ప్రభుత్వం వచ్చాక, 44 కార్మిక చట్టాలను, నాలుగు కోడ్ లుగా విభజించి కార్మిక వర్గాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలకు పాల్పడుతుందని, కార్మిక వర్గం ఐక్యంగా జులై 9న జరిగే సమ్మెలో పాల్గొని నరేంద్ర మోడీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ సత్తుపల్లి ప్రాంతంలో సిపిఐ ఆధ్వర్యంలో సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో సమస్యల పరిష్కరించాలని, ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఉపాధి హామీ సమస్యల పరిష్కారం కోసం హమాలీ, ఆటో మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్ వాడి, ఆశ ఇంకా అనేక రంగాల్లో విస్తరించి పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ సిపిఐ అని, సింగరేణి కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, కార్మిక వర్గ రక్షణ కోసం అనేక పోరాటాల నిర్వహిస్తున్న పార్టీ సిపిఐ అని, ఈ ప్రాంతంలో సిపిఐ బలోపేతానికి కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సత్తుపల్లి పట్టణ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ, సత్తుపల్లి మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు, సింగరేణి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, సిపిఐ మహిళా సమైక్య సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి ఎస్కె రంజాన్ బి, సిపిఐ వేంసూరు మండల కార్యదర్శి రామలక్ష్మి , కాగిత వెంకటేశ్వర్లు, మోతిలాల్, కోలేటి వెంకటేశ్వర్లు, పిల్లి భాస్కర్, దానియేలు, రాజు, పూజ, సీత, రామారావు, ఎస్.కె రహ్మతుల్లా, ఏఐవైఎఫ్ సత్తుపల్లి డివిజన్ అధ్యక్ష ,కార్యదర్శులు ఎస్ కె హమీద్, బి అజయ్, వేంసూరు మండల సహాయ కార్యదర్శి కిన్నెర మారయ్య, ఎర్రజల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై పిడియాక్ట్



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై పిడియాక్ట్ నమోదు చేసి అమలు చేసున్నట్లు పోలీసు కమిషనర్ సునీల్‌దత్ తెలిపారు. ఆదివారం ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం అర్బన్ మండలం అగ్రహా రం న్యూ కాలనికి చెందిన పగడాల విజయ్ అలి యాస్ చంటి హత్యాయత్నం, దాడులు, దౌర్జన్యాలు, బెదిరింపులు, గుండాయిజం, వంటి పలు కేసుల్లో కిలక నిందితుడిగా ఉన్నట్లు తెలిపారు. పలు సంద ర్భాల్లో పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించినా తిరిగి అనతికాలంలోనే జామినిపై విడుదలై ఖమ్మం లో తరచూ తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇలాంటి నిందితుడి వల్ల ప్రజల భద్రతకు ముప్పు కలుగుతుందనే ఉద్దేశ్యంతో ఇతని నేరాలకు శాశ్వతంగా చెక్‌పెట్టేందుకు విజయ్‌పై పిడియాక్ట్ అమలు చేసి ఖమ్మం ఖానాపురం హావేలీ పోలీసుస్టేషన్ సిఐ భానుప్రకాష్ ఆధ్వర్యంలో హైదరాబాద్ చంచల్‌గూడ సెంట్రల్ జైలుకు తరలించినట్లు సిపి తెలిపారు.

# రోడ్లపై ఫుల్‌వీల్స్ ట్రాక్టర్లు నడపవద్దు

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు : ఎస్సై రామారావు



**ప్రజాపక్షం/వైరా:** రోడ్లపై ఫుల్‌వీల్స్ ట్రాక్టర్లు నడిపి రోడ్లను పాడు చేయవద్దని ట్రాక్టర్ల యజమానులు సహకరించాలని వైరా ఎస్సై పి.రామారావు అన్నారు. శనివారం ఎస్సై రామారావు మాట్లాడుతూ ఫుల్‌వీల్స్ ట్రాక్టర్లు రోడ్లపై తిప్పడం వలన రోడ్లు పాడైపోతాయని దాంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు ముఖ్యంగా పాడైపోతాయని, దీనిని ప్రతి ఒక్క ట్రాక్టర్ నిర్వాహకులు గమనించాలని ఆయన అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై ఫుల్వీ్స ట్రాక్టర్లు నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మన రోడ్లను మనమే కాపాడకోవాలని వ్యవసాయ కాలం ప్రారంభమైన నేపథ్యంలో వరి నాట్లు సమయంలో ముఖ్యంగ్రా టాక్టర్ నిర్వాహకులు ఫుల్‌వీల్స్ ట్రాక్టర్లు రోడ్లపైకి రానివ్వద్దని వ్యవసాయ భూములు ఉన్న వద్దకి ట్రాక్టర్లు తీసుకెళ్లి ఆ ప్రాంతంలోనే ఫుల్‌వీల్స్ ఫిట్ చేసుకొని తొక్కించుకోవాలని ఆయన సూచించారు. ఫుల్‌వీల్స్ ట్రాక్టర్లపై ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్సై రామారావు తెలిపారు.

# దురిశెట్టి కుటుంబానికి యుగందర్ పరామర్శ



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణానికి చెందిన దురిశేటి శ్రీనివాసరావు (సాయి పూజిత శ్రీను) తండ్రి దురిశేటి నాగాచారి (85) ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల యుగందర్ ఆదివారం శ్రీను నివాసానికి చేరుకుని నాగాచారి చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట కొల్లి శ్రీను,గోదా విష్ణు తదితరులున్నారు.

# పని తీరుకు పట్టం కట్టారు..



**ప్రజాపక్షం/సుజాతనగర్:** పార్టీని నమ్ముకుని క్రమ శిక్షణతో కాంగ్రెస్ పార్టీలో గత కొంత కాలంగా పనిచేసిన కాంగ్రెస్ నాయకుడు నాగ సీతారాములుకు టీపీసీసీ జనరల్ సెక్రటరీగా అధిష్టానం మంచి గుర్తింపు ఇచ్చిందని తెలం గాణ యాదవ జర్నలిస్టులు జిల్లా అధ్యక్షలు మార్తి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సుజాత నగర్ ఆయన స్వగృహం లో విలేకర్ల బృందం సన్మానం చేశారు. యాదవ సంఘం లో భద్రాద్రి నుండి ఒక నాయకుడు పైకి వస్తున్నాడని ఆయనే మన యువ నేత నాగ సీతారాములు అని అన్నారు. కార్యకర్త గా ప్రస్థానం చేసి ఉన్నత పదవి దక్కించు కున్నారన్నారు. భవిష్యత్ లో మంచి పదవులు రావాలని అన్నారు. అనంతరం యూనియన్ నాయకులు పూల దండ వేసి, శాలువా తో సత్కారం చేశారు. ఈ కార్యక్రమం లో యూనియన్ జిల్లా సెక్రటరీ వెంకటేశ్వరరావు, సీనియర్ రిపోర్టర్ జునుమోల రమేష్, వెంకటేశ్వర్లు, మల్లెబోయిన నాగేశ్వరరావు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, తూము సత్యం, మేళ్ల రాజశేఖర్, మేకల వెంకటేష్, లింగయ్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్ర పటాలకు మండల పరిధిలోని కోయచలక గ్రామంలో పాలాభిషేకాలు నిర్వహించారు. రైతుభరోసా నిధులు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేసినందుకు ఆదివారం మాజీ ఉప సర్పంచ్ చెరుకూరి పూర్ణచందర్ రావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్ర పటాలకు రైతులతో కలిసి పాలాభిషేకం నిర్వహించి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చెరుకూరి పూర్ణచందర్ రావు మాట్లాడుతూ వానాకాలం సాగు ప్రారంభమైన నేపథ్యంలో పెట్టుబడుల కోసం రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చొరవతో తొమ్మిది రోజుల్లోనే తొమ్మిదివేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న రైతులకు రెండు లక్షల రుణమాఫీతో పాటు రైతుభరోసా, రైతు బీమా వంటి పథకాలను అమలు చేస్తుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేస్తుందన్నారు. నూతనంగా రేషన్ కార్డులను కూడా మంజూరు చేసిందన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాధంశెట్టి హన్మంతరావు, ఏఎంసి డైరెక్టర్ చెరుకూరి సీతారాములు, మాధంశెట్టి సీతారాములు, చెరుకూరి ముత్తయ్య, చెరుకూరి కృష్ణారావు, అమరం అప్పారావు, తోట పెంటయ్య, రైతులు పాల్గొన్నారు.

# వైరా కమ్మజన సేవా సమితి కళ్యాణ మండపం నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షుడిగా కట్టా కృష్ణార్జున్‌రావు





**ప్రజాపక్షం/వైరా:** వైరాలో కమ్మజన సేవా సమితి సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య సమన్వయకర్తలుగా మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,కమ్మజన సేవా సమితి ఫౌండర్ అడపా అప్పారావు, ప్రముఖ న్యాయవాది కాటంనేని రమేష్, మందడపు మధుసూదన్‌రావు సమన్వయంతో ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమ్మజన సేవాసమితి కళ్యాణ మండపం అధ్యక్షులుగా కట్టా కృష్ణార్జున్‌రావు, ఉపాధ్యక్షులుగా మేదరమెట్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా చింతనిప్పు రాంబాబు, జాయింట్ సెక్రటరీగా సూర్యదేవర శ్రీధర్, కోశాధికారిగా ఏనుగు హనుమంతరావులను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా మరి కొంత మందిని ఎన్నుకున్నారు. గౌరవ సలహా మండలి అధ్యక్షులుగా శ్రీరామనేని రామస్వామి, చింతనిప్పు వెంకటయ్య, దామా వీరయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ కమ్మజన సేవా సమితి అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. సంఘం ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్మజన సేవా సమితి నిర్వాహకులు కట్టా కృష్ణార్జున్‌రావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, చింతనిప్పు రాంబాబు, చింతనిప్పు వెంకటయ్య, శ్రీరామనేని రామస్వామి, రాంపూడి రోశయ్య, అడపా రామకోటయ్య, చింతనిప్పు మురళీధర్‌రావు , వాసిరెడ్డి రమేష్, కమ్మజన సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# భయంతోనే బిఆర్ఎస్ మీడియాపై దాడులు



**ప్రజాపక్షం/వైరా:** బిఆర్ఎస్ పార్టీ భయంతోనే మీడియాపై దాడులు చేస్తుదని వైరా పట్టణ కాంగ్రేస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు అన్నారు. మహా న్యూస్ టివి ఛానల్ ఆఫీస్‌పై దాడి చేయడాన్ని ఆయన ఆదివారం ఖండించారు. ఈ సందర్భంగా వీరంశెట్టి సీతారాములు మాట్లాడుతూ మహా టివి న్యూస్ ఛానల్ కార్యాలయంపై దాడి చేయడం చాలా హేయమైన చర్యఅని సమాజంలోని సమస్యలను వాస్తవాలను నిజాలను ప్రజలకు నిర్భయంగా చెప్పే మీడియాపై దాడి చేయడం సమంజసం కాదని దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వీరంశెట్టి సీతారాములు అన్నారు.

## పివి రమణమూర్తికి ఘన సన్మానం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ పిజి కళాశాల నందు పని చేస్తున్న పెరుమాళ్ల వెంకటరమణమూర్తిని ఘనంగా సన్మానించారు. జూన్ 30న పదవి విరమణ పొందుతున్న సందర్భంగా పెవిలియన్ గ్రౌండ్‌లో నిత్య నడక సీనియర్ సాధకులైన పెరుమాళ్ల వెంకట రమణమూర్తిని ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పివి రమణమూర్తి భాగ్యలక్ష్మి దంపతులను శాలువలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు రామనాథం, రాకం శ్యాంబాబు, విజయ్‌కుమార్, వెంకట్, మందా వెంకటేశ్వర్లు, శేఖరం, దామోదర్‌రెడ్డి, నల్లమోతు వెంకటేశ్వర్లు, కోటయ్య, శ్రీరాములు, సుదర్శన్, మల్లి కార్జున్, కిరణ్మయి, మాధవి, ఉమా, పివి రమణమూర్తి బాల్య స్నేహితులు, సన్నిహితులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెవిలియన్ గ్రౌండ్‌లో మొక్కలు నాటారు.

## లక్ష్మారెడ్డి, సుబ్బయ్యకు నివాళి



**ప్రజాపక్షం/ బోనకల్ :** మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి గుడిదే కృష్ణ తండ్రి గుడిదే సుబ్బయ్య ఇటీవల మృతి చెందగా దశదిన కర్మ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి తోట రామాంజనేయులు, మండల కార్యదర్శి యంగల ఆనందరావు తదితరులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుడిదే సుబ్బయ్య మృతి సిపిఐకి తీరని లోటన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం పుట్టిన దగ్గర నుండి తుదిశ్వాస విడిచే వరకు పోరాడారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా బ్రాహ్మణపల్లి గ్రామంలో సుదీర్ఘ కాలం పోస్టుమాస్టర్‌గా పనిచేసి అనారోగ్యంతో మృతి చెందిన పోస్ట్‌మాస్టర్ రావుల లక్ష్మారెడ్డి మృతికి సంతాపం ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దాదాపు 40 సంవత్సరాల పాటు నిజాయితీగా విధులు నిర్వహించిన లక్ష్మారెడ్డి బ్రాహ్మణపల్లి గ్రామంలోకాక మండలంలోని అధికారులు, ప్రజల మన్ననలు పొందారని గుర్తు చేశారు. అనంతరం కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మదుపల్లి వెంకటేశ్వర్లు, వంగల నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయులను అభినందించిన ఎంఈఓ



**ప్రజాపక్షం/ బోనకల్ :** తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించిన ఉపాధ్యాయులు యు.గంగాభవాని పిఎస్ నారాయణలను బోనకల్ మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య అభినందించారు. జానకీపురం ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పుల్లయ్య మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం శుభపరిణామమని అన్నారు. సమాజంలో ప్రతిఒక్కరూ కూడా ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, జిల్లా నాయకులు సదాబాబు, మండల అధ్యక్షులు చిన్న రంగారావు, మండల ఉపాధ్యక్షులు పి.గోపాల్‌రావు, పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం పద్మారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రెండు లారీలు ఢీకొని కాల్వలోకి దూసుకెళ్లిన కంటైనర్



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం సోమవరం గ్రామ సమీపంలో రెండు లారీలు ఢీకొని ముందున్న లారీ ప్రమాదవశాత్తు అదుపుతప్పి వైరా రిజర్వాయర్ ప్రధాన కాల్వలోకి దూసుకుపోయింది. ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు గాయాలయ్యాయి. దీంతో తృటిలో ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు. రాజమండ్రి నుంచి జగ్గయ్యపేట వెళుతున్న రెండు లారీలు సోమవరం గ్రామం ఆంజనేయస్వామి దేవాలయం రిజర్వాయర్ ప్రధాన కాల్వ సమీపంలో ప్రమాదవశాత్తు ఒకదాని వెనుక మరో లారీ ఢీకొనడంతో ప్రమాదవశాత్తు ముందున్న లారీ కాల్వలోకి దూసుకుపోయింది. ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు గాయాలయ్యాయి. ప్రమాద సంఘటనపై పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు. గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించారు.

# వైరాకు రింగు రోడ్డు ఏర్పాటు కలేనా..!

**-వైరా నుండి వెళుతున్న జాతీయ రహదారులు**
**-ఆర్‌టిసి బస్టాండ్ గేట్లు మూయడంతో పెరిగిన వాహనాల రద్దీ**
**-హామీలు ఇస్తున్నారు.. అమలు మరుస్తున్నారు**







**ప్రజాపక్షం/వైరా:** నియోజకవర్గ కేంద్రమైన వైరాకి ఇప్పటిలో రింగు రోడ్డు ఏర్పడుతుందా అని అనే ప్రశ్నకు సమాధానం కనబడటం లేదు. వైరా మున్సిపాలిటీలో సుమారు 38వేల జనాభా పైన ఉన్నారు. వైరా నుండే జాతీయ రహదారులు వెళుతున్నాయి. వాహనాల రద్దీ కూడా రోజురోజుకు విపరీతంగా పెరిగిపోయింది. దీంతో వైరా రింగు రోడ్డు వద్ద ట్రాఫిక్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇటీవల కాలంలో వైరా బస్టాండ్‌కి ఉన్న నాలుగు గేట్లలో రెండు గ్లేను ఒకే పక్క మూసివేయడం జరిగింది. ఇలా ఒకే పక్క మూయడంతో బస్టాండ్‌కి వెళ్లిన బస్సులు బయటకు వచ్చే బస్సులు రెండు ఒకే పక్క నుండి రావడంతో కూడా ట్రాఫిక్ సమస్యగా మారింది. ఎన్నో సంవత్సరాలన ఉండి వైరాలో రింగు రోడ్డు ఏర్పాటు చేస్తారని ఎదురుచూస్తున్న ప్రజల ప్రశ్నకు సమాధానం మాత్రం లభించడం లేదు. వివిధ పార్టీల నేతలు హామీలు ఇస్తున్నారు తప్ప అమలు చేయడం లేదనే వాదన కూడా నిపిస్తూ ఉంది. వాణిజ్య వ్యాపార సముదాయాలు కూడా వైరాలో భారీగా పెరిగాయి. ఇప్పటికే విద్యారంగ సంస్థల వైరాలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు. వైరా రిజర్వాయర్ పర్యాటక కేంద్రం కావడం కూడా పర్యాటకుల తాకిడి వాహనాలతో ఎక్కువగా ఉంటూ ఉంది. ఇలా అన్ని రంగాల్లో వాహనాల ఏర్పాటు తప్పనిసరి అవుతున్న నేపద్యంలో స్థానికంగా ఉండే వాహనాలు జాతీయ రహదారులపై వచ్చే వాహనాలతో నిత్యం వైరాలో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. ఇటీవల కాలంలో కొంతమంది ప్రజాప్రతినిధులు కూడా ట్రాఫిక్‌లో కొద్దిసేపు ఆగిన సందర్భాలు లేకపోలేదు.

# కష్టం వస్తే కాల్ చేయండి

**-మైనారిటీ గురుకుల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే**
**-విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే దంపతులు**







**ప్రజాపక్షం/సత్తుపల్లి:** వసతి గృహంలో ఎటువంటి కష్టం వచ్చినా తనకు కాల్ చేయాలని సత్తుపల్లి శాసనసభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ విద్యార్థులకు సూచించారు. పట్టణంలోని పోస్టాఫీస్ రోడ్‌ల గల ముస్లిం మైనారిటీ గురుకుల వసతి గృహాన్ని ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ లు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలోకలియతిరిగి విద్యార్థులకు వడ్డించటానికి ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలను, నిల్వ ఉన్న కూరగాయలు, బియ్యం, స్నాక్స్ తదితరాలను తనిఖీ చేసి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, ఆహార విషయంలో రాజీ పడొద్దని ప్రిన్సిపాల్ కు సూచించారు. అనంతరం విద్యార్థుల తో కలిసి భోజనం చేసి, పాఠశాల విద్యా, భోజనం,హాస్టల్ వసతి గురించి పాఠశాల చిన్నారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో ఎటువంటి ఇబ్బంది కలిగిన ఆహారం విషయంలో నాణ్యత లేకపోయినా తమకు ఫోన్ చేయాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తుందని, పాఠ్య పుస్తకాలు యూనిఫామ్ పుస్తకాలు దుప్పట్లు తదితరాలను అందించి , విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన చదువును అందించేందుకు కృషి చేస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సక్రమంగా వినియోగించుకుంటూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని అన్ని వసతి గృహాలు, పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేస్తామని, చిన్నారులకు నాణ్యమైన అహారం అందిచాలన్నారు. కాంట్రాక్టర్ లు సరఫరా చేసే కూరగాయలు, చికెన్, మటన్, నిత్యావసర వస్తువులు నాణ్యమైనవి అధించాలని, లేనిపక్షంలో కాంట్రాక్ట్ క్యాన్సిల్ చేస్తామన్నారు. కార్యక్రమంలో సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్‌పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నకేశవరావు, మాజీ కౌన్సిలర్లు తోట సుజాల రాణి, పద్మ జ్యోతి, గ్రాండ్ మౌలాలి, రాంబాబు, సీనియర్ నాయకులు ఐ.శ్రీ ను, ప్రిన్స్ పాల్ కె.వెంకటరామయ్య, వార్డెన్ సాధిక్, అశోక్, ఉమా, భా రతి రాణి, జరీనా, జ్యోతి, వెంకటేశ్వరాజు, సుజాత, రజీయా పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం

**ప్రజాపక్షం/కూసుమంచి :** మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో ఆదివారం జరిగిన దోసపాటి సతీష్ లయ వివాహ వేడుకకు హాజరై,నూతన దంపతులను ఆశీర్వదించిన పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అనంతరం మండలంలోని రాజుపేట మల్లేపల్లి మల్లయ్య గూడెం గ్రామాలలో వివిధ కారణాలతో ఇటీవల కాలంలో మరణించిన వారి కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కూసుమంచి మండల నాయకులు కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.



# మావోయిస్టులను అంతం చేస్తామనడం సరికాదు

**-అన్ని వర్గాల ప్రజలకు అండగా ఎర్రజెండా**
**-76జీవోను ఇల్లందు పట్టణంలో అమలు చేయాలి**
**సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**





**ప్రజాపక్షం/ఇల్లందు:** 2026మార్చి లోపు మావోయిస్టులను అంతం చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడటం సరికాదని, అదే సమయంలోపు దేశంలో పేదరికాన్ని నిర్మూలించడం, విద్య, వైద్యాన్ని మెరుగుపరచాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక 24 ఏరియాలోని కమ్యూనిటీ హాల్‌లో బొల్లి కొమరయ్య, కుమ్మరి రవీందర్ అధ్యక్షతన జరిగిన సిపిఐ ఇల్లందు పట్టణ 18వ మహాసభలో ఆయన మాట్లాడారు. 100 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఎర్రజెండా నిలిచిందన్నారు. దేశ సంపదను బిజెపి ప్రభుత్వం అంబానీ, అదానీలకు దోచి పెట్టేందుకు తీవ్రంగా కృషి చేస్తుందని ఆరోపించారు. బిజెపి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. ప్రధానంగా కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించడం ఏమిటని ప్రశ్నించారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఎంతో మంది మావోయిస్టులను హతమార్చడం జరిగిందని ఆరోపించారు. మావోయిస్టులతో తాము చర్చలు జరపమని, చంపుతామడం బిజెపికే సాధ్యమన్నారు. ముఖ్యంగా దేశంలో రాజ్యాంగ స్వరూపాన్ని మార్చాలనే కుట్రలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని, నిత్యవసర సరుకుల ధరలకు ప్రతి ఒక్క సామాన్యుడికి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎంతో మంది అమరుల త్యాగాలతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కావడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో త్రాగునీటి సమస్య, విద్య, వైద్యం మరింత మెరుగుపరచాలని కోరారు. దేశంలో సిపిఐ పార్టీకి ఎంతో చరిత్ర ఉందని, సిపిఐ పార్టీ ఆవిర్భవించిన తర్వాతనే బ్రిటిష్ విధానాలపై పోరాటం చేయడం జరిగిందన్నారు. దేశంలో రోజు రోజుకు పేదరికం పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో కమ్యూనిస్టు పార్టీలు ఉన్నాయని, అవి ముక్కలుగా చీలిపోయాయన్నారు. ప్రజా భాగస్వామ్యం లేకుండా విజయాలు సాధించలేమని, ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించాలని సూచించారు. గత బిఆర్‌ఎస్ పాలనలో అప్రజాస్వామిక హామీలను ప్రకటించడం జరిగిందని, వాటిని అమలు చేయడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. తమ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు స్థానాల్లో నాలుగు స్థానాలను గెలుపొందినట్లు పేర్కొన్నారు. సిపిఐ పార్టీ పోరాటాల ఫలితంగానే చాలా వరకు పోడు భూములకు పట్టాలు ఇప్పించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతిలో భూములకు రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందులో ఉపాధి అవకాశాలు లేక ఎంతో వెనుకబాటు తనానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లందుపై దృష్టి సారించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. గత ప్రభుత్వం ఎంతో అట్టహాసంగా ప్రారంభించిన సీతారామ ప్రాజెక్ట్ ద్వారా ఇల్లందు నియోజక వర్గానికి సాగు, తాగు నీరు అందించాలని కోరారు. ఇల్లందు ఏరియాలోని జెకె 5 ఓసి వల్ల భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు ఇచ్చిన ప్యాకేజీ మాదిరిగానే జెకె 5 ఓసి పొడిగింపు ప్రాజెక్ట్‌ను అదే విధంగా నిర్వాసితులకు ప్యాకేజ్ అందించాలని డిమాండ్ చేశారు. జెకె 5 ఓసి పొడిగింపు ప్రాజెక్ట్ విషయంలో నిర్వాసితుల పక్షాన పోరాడేనందుకు సిపిఐ, ఏఐటియుసితో పాటు కలసి వచ్చే వారిని కలుపుకొని పోయి పోరాటాలు చేస్తామని, నిర్వాసితులకు అండగా ఉంటాయని స్పష్టం చేశారు. ఇల్లందు ఏరియాలో బొగ్గు బావులు అంతరించిపోవడం జరిగిందని, కాచనపల్లి, గుండాల ప్రాంతాలలో బొగ్గు బావులు వెలుగు తీసి ఇల్లందుకు భవిష్యత్తు తీసుకురావాలని కోరారు. అదే విధంగా ఇల్లందులో పరిశ్రమలు రావాలని ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. ఇల్లందు పట్టణంలోని 8వేల ఇండ్లకు 76 జీవో ద్వారా పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా సిపిఐ పార్టీ భూమి, కార్మిక హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. సిపిఐ శ్రేణులు నిత్యం ప్రజల్లో ఉండాలని, ప్రజల సమస్యలు పరిష్కరించడంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులలో అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందని, అవసరమైతే పాలక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మిర్యాల రంగయ్య, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎండి నజీర్, ఏఐటియుసి ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, మండల కార్యదర్శి ఉడుత ఐలయ్య, బంధం నాగయ్య, చాట్ల గణపతి, సుందర్, కమటం చంద్రకళ, అలుగు సరిత, తడికల శ్రీలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ 20వ మండల మహాసభను జయప్రద్రం చేయండి



**ప్రజాపక్షం/దుమ్ముగూడెం:** జూలై 1వ తేదీన గంగోలు వీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగే సిపిఐ 20వ మండల మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి రావులపల్లి రవికుమార్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆదివారం నర్సాపురం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం చేపట్టే ఈ మహాసభకు ముఖ్యఅతిథులుగా జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యలు హాజరు కానున్నారు. ఈ సభా వేదికగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ వాగ్దానాలు అమలు కోసం పోరాటాలు నిర్వహిస్తున్నదని ఆయన తెలిపారు. మండలంలో పోడు పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐకి ఉన్నదని తెలిపారు. దున్నేవాడిదే భూమి కట్టుకోవడానికి బట్ట ఉండటానికి నేల కావాలని, భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల అభివృద్ధి కోసం ప్రజా పోరాటాలను నిర్వహించడంలో ఎప్పుడూ ముందే ఉంటుందని కొనియాడారు. కమ్యూనిస్టుల పోరాటాల ఫలితమే తెలంగాణలో 10లక్షల ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచిందని గుర్తు చేశారు. గిరిజనులు సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని పట్టాలు వచ్చే వరకు పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. ఇప్పటికి కొంత మందికి పట్టాలు రావాల్సి ఉందని భూమి లేని ప్రతి గిరిజన, దళిత కుటుంబాలకు మూడు ఎకరాల భూమి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామానికి త్రాగు, సాగునీరు, విద్యుత్తు, విద్యా, వైద్యం సౌకర్యాలు మెరుగుపరచాలని కోరారు. ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని వారు ఈ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీయనున్నారు. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు పార్టీ అభిమానులు, కార్యకర్తలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సొసైటీ చైర్మన్ ఎల్లారెడ్డి, బొల్లోజు వేణు, తాటిపూడి రమేష్, అమరవాది శంకర్, కాకా వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## ఖమ్మంలో పర్యటించిన మాజీ మంత్రి పువ్వాడ

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఖమ్మం నగరంలో ఆదివారం పర్యటించారు. 35వ డివిజన్ బిఆర్‌ఎస్ నాయకుడు బోజండ్ల రాంమోహన్ మనువరాలు జైత్ర రాగశ్రీ నూతన వస్త్రాలంకరణ వేడుక ఖమ్మం బైపాస్ రోడ్డు వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు జరిగింది. ఈ వేడుకల్లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వసంతలక్ష్మి దంపతులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.



## సిపిఐ పట్టణ కార్యదర్శిగా బాస శ్రీనివాస్



**ప్రజాపక్షం/ఇల్లందు:** సిపిఐ ఇల్లందు పట్టణ కార్యదర్శిగా ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక 24 ఏరియాలోని కమ్యూనిటీ హాల్‌లో జరిగిన సిపిఐ 18వ పట్టణ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభల్లో పట్టణ కార్యదర్శిగా బాస శ్రీనివాస్‌ను ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సిపిఐ పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారో వారికి సిపిఐ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

## ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/ములకలపల్లి:** గిరిజన చట్టాలకు భంగం కలిగిస్తూ వారి హక్కులు కాలరాస్తున్న ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పోడు సాగుదారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో పోడు సాగు చేసుకునే హక్కు గిరిజనులకు ఉంటుందని, అట్టి హక్కులకు భంగం కలిగిస్తూ పదే, పదే సాగుదారులకు ఆటంకం కలిగిస్తూ, వారిపై దాడులకు పాల్పడుతున్న ఫారెస్ట్ అధికారులు అటవీ హక్కుల చట్టం గురించి పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. పోడు భూమి సాగు చేస్తూ గ్రామ సభ ఆమోదం పొందిన ప్రతి గిరిజన రైతుకు హక్కు కల్పించాలని చట్టం చెబుతుండగా ఫారెస్ట్ అధికారులు మాత్రం ఇవేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, చట్టాలని దిక్కరిస్తున్నారని అన్నారు. ఇకనైనా పోడు సాగుదారుల పట్ల దురుసుగా వ్యవహరించకుండా సాగుకు ఆటంకం కలిగించకుండా ఉండాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఊకంటి రవి కుమార్, నాగబాబు, రమణ, చుక్కయ్య, లక్ష్మి , వెంకటమ్మ, రాములమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా పునీత పేతురు పౌలు దేవాలయ 14వ వార్షికోత్సవ వేడుక

**-దివ్యబలి పూజను సమర్పించిన ఖమ్మం పీఠాధిపతులు సగిలి ప్రకాష్**





**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** మండల కేంద్రం ఆర్సియం విచారణ పునీత పేతురు పౌలు దేవాలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని తిరు హృదయ సభ విచారణ గురువు సిద్దెల జేసు ప్రసాద్ తెలిపారు. చర్చి 14వ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా రోమన్ కతోలిక మిషన్ పీఠాధిపతులు మోస్ట్, రైట్ రెవరెండ్ బిషప్, డాక్టర్ సగిలి ప్రకాష్ తండ్రి, తన సహచర గురువులు వైజాగ్ జే ఆనంద్ విజయ్, వినయ్, జేసు ప్రసాద్, డీకన్ అరుణ్ కుమార్ చేతుల మీదుగా ఆదివారం దివ్యబలి పూజను సమర్పించారు. అనంతరం బిషప్ సగిలి ప్రకాష్ ప్రసంగిస్తూ పునీత పేతురు పౌలు వ్యక్తిత్వాలను వారి సేవలను గుర్తు చేశారు. విశ్వాసం, ప్రసంగం, పశ్చాత్తాపం హృదయ మార్పిడి, యేసు ప్రభువు చేసిన బోధనలకు జీవితానికి ఆదర్శవంతంగా జీవించడం గర్వించదగిన విషయమన్నారు. ఉమ్మడి గుండాల, ఆళ్లపల్లి, మర్కోడు, జిన్నెలగూడెం గ్రామాల్లోని ఆర్సిఎం క్రైస్తవ భక్తులు, ప్రజలు, క్రైస్తయేతరులు అధిక సంఖ్యలో పాల్గొనడం ఎంతో గర్వకారణమన్నారు. అనంతరం ఖమ్మం జిల్లా ఆర్సియం పీఠాధిపతులు సగిలి ప్రకాష్‌ను పలువురు గురువులు, జ్యోతిర్మయి యానిమేటర్ ప్రభాకర్ సులోచన దంపతులతో పాటుగా ఉపదేశులు కిరణ్, నాగేశ్వరరావు, అంతోని వారి దంపతులు, సంఘ నాయకులు కామల్ల రాంబాబు, ఖండే రామ్మూర్తి, కరకపల్లి నాగేశ్వరరావు, విచారణ సంఘస్తుల ఆధ్వర్యంలోనూ బిషప్‌ను ఘనంగా పట్టుశాలతో సన్మానించి, సత్కరించడం జరిగింది. పూజబలి అనంతరం ప్రేమ విందును స్వీకరించారు. ఈకార్యక్రమంలో డిఎస్ఎస్ సిస్టర్స్ సుపీరియర్ ప్రశాంత, ప్రిన్సిపాల్ మహిత, దామరిస్, యూత్ మద్దెల నవీన్, బొబ్బిలి జీవన్, జోజీ, శృచిల్, ఖండి శివాజీ, సందీప్, జీవన్, మహిళలు రుక్మిణి, లలిత, సుగుణ, రాజీ, జయమ్మ, మంగ, సునీత, రాణి, రమణ, సత్యం, అశోక్, ముత్యం, తదితరులు పాల్గొన్నారు.

